కర్నాటక ప్రభుత్వం

పరిసర అధ్యయనం

ENVIRONMENTAL STUDIES

అభ్యాససహిత పాఠ్యపుస్తకం

TEXT CUM WORK BOOK

(పరిష్కృత - **REVISED**) **PART-2**

తెలుగు మాధ్యమం

TELUGU MEDIUM

@KTBS NOT TO BE REPUBLISHED

4

నాల్గవ తరగతి

FOURTH STANDARD

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి.)
6వ క్రాస్, మల్లేశ్వరం,
బెంగళూరు – 560 003.

విషయ సూచిక



క్ర.సం.	పాఠం పేరు	పుట సంఖ్య
13.	అద్భుత యంత్రం-మన శరీరం	1 - 11
14.	రహదారి నియమాలు	12 - 20
15.	రవాణా-సంపర్క సాధనాలు	21 - 30
16.	మారుతున్న కుటుంబాలు	31 - 39
17.	ఇల్లే మొదటి పాఠశాల	40 - 45
18.	ప్రతియొక్కరూ ప్రసిద్ధులే	46 - 53
19.	వృత్తి విశేషాలు	54 - 59
20.	పండుగలు -ఉత్సవాలు	60 - 67
21.	ఖో. . . . ఖో	68 - 79
22.	సౌకర్యాలు-సంస్కరణలు	80 - 85
23.	దుస్తులు-విన్యాసాలు	86 - 92
24.	మేఘయానం	93 - 104
25.	మన రాష్ట్రం-మన గౌరవం	105 - 118

©KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-13

అద్భుత యంత్రం - మన శరీరం

Z3T1J2


ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- శరీరంలో జరుగు ముఖ్య క్రియలు, వాటికి సంబంధించిన ముఖ్య అవయవాల పరిచయం చేసుకుంటారు.
- శుభ్రత అభ్యాసంవల్ల ఈ అవయవాల ఆరోగ్యం కాపాడుకోవడం తెలుసుకుంటారు.
- ఉత్తమ ఆరోగ్యపు అలవాట్లను తెలుసుకుంటారు.

జ్ఞానేంద్రియాలు, వాటి పనుల గురించి వెనుకటి తరగతిలో నేర్చుకొన్న అంశాలను జ్ఞాపకం తెచ్చుకోండి. కింది పట్టికలో జ్ఞానేంద్రియాలు, వాటి పనులు ఇవ్వబడినవి గీతగీచి జతపరచండి.

అ	ఆ
కన్ను	వాసన గ్రహించడానికి
చెవి	రుచిని తెలుసుకొనడానికి
ముక్కు	చదవటానికి
నాలుక	వేడి, చల్లదనం మొదలగు అనుభవాలను గ్రహించడానికి
చర్మం	ఆలకించడానికి

ఈ అవయవాలన్నీ మనకు కనబడునవి. మన శరీరం లోపల కూడా కొన్ని అవయవాలు ఉన్నాయి. అవి మనకు కనిపించవు, వాటి గురించి తెలుసుకుందాం.



మీ చర్మాన్ని చూసుకోండి. చర్మం కింద మాంస కండరాలు, ఎముకలు ఉన్నాయి. ఇవి మీకు కన్పించవు. వీటిమీద కప్పియున్న చర్మం మన దేహాన్ని రక్షిస్తుంది ఎముకలు, మాంస కండరాలు కలసి మన దేహానికీ ఆకారం, రూపాన్ని ఇస్తున్నాయి మీ శరీర ఆకారం, రూపానికి నీ స్నేహితుల శరీర ఆకారం, రూపానికి తేడా ఉంది గమనించండి.

©KTBS NOT TO BE REPUBLISHED

మీ శరీర అనేక పనులు జరుగుతూ ఉంటాయి ఉదాహరణకు శ్వాసక్రియ, జీర్ణక్రియ, రక్తప్రసరణం మరియు మలినాల విసర్జన, శరీర క్రియలు మన దేహాన్ని దృఢంగాను, ఆరోగ్యకరంగాను ఉంచుతున్నాయి. దేహంలో గల వివిధ అవయవాలగురించి, అవి పాల్గొను క్రియల గురించి తెలుసుకోండి.


శ్వాసక్రియ

పిల్లలూ, మీరు గాలిని ముక్కు ద్వారా దేహంలోపలికి పీల్చుకోవడం గురించి తెలుసుకొన్నారు.

చేసి-చూడండి

మీ చేతిని హృదయం మీద ఉంచండి ముక్కు ద్వారా గాలిని నిదానంగా లోపలికి పీల్చుకోండి. అలాగే గాలిని నిదానంగా బయటకు వదలండి హృదయం మీద గల చేతికి ఏమి అనుభవమైంది?

ప్రక్కచిత్రం చూడండి,గాలికొన్నిదేహ భాగాలనుండి లోపలికి ప్రవేశించి అదేదారి ద్వారా బయటకు వెలువడు చున్నది. అందుచే హృదయం మీదగల చేతికి పైకి కిందికి కదులు అనుభవమగును బొమ్మలో గాలి లోపల- బయటకు వెళ్ళేదారిని, అవయవాలను చూపించబడింది. వాటిని వరుస రాయండి.



1._____
2._____
3._____

గాలిలో గల **ఆక్సిజన్** అను వాయువు మనశరీరానికి కావలను శ్వాసకోశాలు గాలిలోగల ఆమ్లజనిని పీల్చుకొంటాయి. అక్కడసేకరించబడిన మన శరీరానికి అవసరంలేని "కార్బన్ డై అక్సైడ్" అను వాయువు గాలిలో కలిసి, శ్వాసనాళం, ముక్కు ద్వారా శరీరంనుండి బయటికిపోతుంది.

ఇలా ఆమ్లజనిని (ఆక్సిజన్) లోపలికి తీసుకొని, బొగ్గుపులును వాయువును కార్బన్ డై ఆక్సైడ్ బయటకు వదులు క్రియను **శ్వాసక్రియ** అంటారు.

© KTBS NOT TO BE REPUBLISHED

చేసి - చూడండి

ఒక నిమిషానికి ఎన్నిసార్లు శ్వాసిస్తారు? లెక్కించండి.


శ్వాసక్రియకు ఇబ్బంది లేకుండా. ఆరోగ్యక అలవాట్లను అలవరచుకోండి. కొన్నింటిని కింద ఇవ్వబడినాయి.

చదివి - తెలుసుకోండి.

- స్నానం చేయునపుడు ముక్కును శుభ్రం చేసుకోండి.
- పడుకొనునపుడు ముసుకు వేసుకొని పడుకోవద్దండి.
- దుమ్ము ఎక్కువగా గల ప్రాంతాలలో ప్రయోగించునప్పుడు ముక్కకు దుమ్ము చేరకుండా జాగ్రత్త వహించండి.
- అవసరంగా భోజనం చేయడంగాని, నీళ్ళు త్రాగడంగాని చేయరాదు.
- దట్టమై పొగ ఉన్న చోట పోవద్దండి. దట్టమైన పొగను శ్వాసిస్తే ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తాయి.
- రోజుకొక సారైనా నేరుగా కూర్చొని 10 సార్లు లోతుగా శ్వాసించడాన్ని అలవాటు చేసుకోండి.
- ముక్కులో పుల్ల, పెన్ను, బలపం మొదలైన వస్తువులను వేయరాదు.
- నోటిసహాయంతో శ్వాసించరాదు.
- దగ్గేటప్పుడు లేక తుమ్మేటప్పుడు కరవస్త్రాన్ని నోటికి అడ్డంగా పెట్టుకోండి. మీకు జలుబు, దగ్గు ఉన్నప్పుడు నోటిద్వారా క్రిములు గాలిలో చేరకుండా అరికట్టవచ్చును. దీనివల్ల దగ్గు, జలుబు ఇతరులకు వ్యాపింప చేయటాన్ని తప్పించవచ్చు.

@KTPS NOT TO BE REPUBLISHED

రక్త ప్రసరణం



ప్రక్క చిత్రం గమనించండి. దీని పేరును కింద రాయండి.

శరీరంలోని ఏ భాగంలోనైనా గాయం అయినప్పుడు రక్తం స్రవించడం మీరు చూశారా? రక్తం రంగు ఏమి? కింద రాయండి.

శరీరం లోని అన్ని భాగాలలో రక్తం ప్రసరణ అవుతుందని మీకు తెలుసా? శరీరం లోని అన్ని భాగాలలో రక్తం ప్రసరణకావడానికి ముఖ్యమైన అవయం గుండె.



చేసి-చూడండి

మీ ఎడమ చేతి వ్రేళ్ళను మడిచి పిడికిలిని బిగించండి. మీ ఎడమ చేతి పిడికిలి అంతే మీ హృదయ పరిమాణమంత ఉంటుంది.

ఊపిరితిత్తుల గురించి మీరు ఇదివరకే తెలుసుకున్నారు. వాటి మధ్యలో కొంచెం ఎడమ వైపులో హృదయం ఉంది. హృదయ పంజరం నుండి ఇది రక్షించబడుతుంది.

బావి నుండి నీటిని మోటారు పంపు సహాయంతో ఎత్తైన పైపుల ద్వారా నీరు పోవటాన్ని మీరు చూశారు కదా! అదేవిధంగా హృదయం మెటారు పంపులాగా రక్తాన్ని రక్తనాళాల ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు అందిస్తుంది.

చేసి - చూడండి


మీ స్నేహితుని హృదయంపై చేయి పెట్టండి. హృదయపు లబ్ డబ్ అనే శబ్ధాన్ని పొందండి. హృదయం శరీరంలోని అన్ని భాగాలకు రక్తం పంపు చేయునపుడు లబ్ డబ్ అని కొట్టుకొను అనుభవం కలుగుతుంది.

మన శరీరంలో రక్తం అన్ని భాగాలకు సరఫరా అవుతుంది. ఇది శరీర భాగాలనుండి బొగ్గుపులును వాయువును పొంది అశుద్ధమగుతుంది. ఇలా అశుద్ధమైన రక్తం రక్తనాళాల ద్వారా హృదయాన్ని చేరుతుంది.

హృదయంరక్తాన్ని ఊపిరితిత్తులకు పంపిస్తుంది.అక్కడ కార్బన్ డై అక్సైడ్ వాయువును వదిలి ఆక్సిజన్‌ను తీసుకొని శుభ్రమవుతుంది. పరిశుభ్ర రక్తం రక్తనాళాల ద్వారా మళ్ళీ హృదయాన్ని చేరుతుంది. రక్తనాళాల ద్వారా హృదయంనుండి ఆక్సిజన్‌గల శుద్ధ రక్తం శరీరపు అన్ని భాగాలకు చేరుతుంది. దీనినే రక్తప్రసరణ అంటారు.


@KIBS NOT TO BE REPUBLISHED

వైద్యులుహృదయంకొట్టుకోవడాన్ని ఎలా పరీక్షిస్తారు? మీరు చూశారా? వైద్యులు హృదయం కొట్టుకొనుటను తెలుసుకొనుటకు ఉపయోగించు పరికరం ఇక్కడ చిత్రంలో ఉంది. దీని పేరును రాయండి.



చేసి-చూడండి

మూడు ప్లాస్టిక్ పైపులు, ఒకటి (T) ఆకారపు నాళం, నాళిక, ప్లాస్టిక్, కాగితం, రబ్బరు బ్యాండులను చిత్రంలో చూపించిన విధంగా జోడించండి. ఇప్పుడు స్టెతోస్కోపు తయారయింది.



@KTBS NOT TO BE REPUBLISHED


స్టెతస్కోపు యొక్క నాళికను మీ స్నేహితుని ఎదపై ఉంచండి. మీ చెవులలో రెండు పైపులను పెట్టుకొని హృదయం కొట్టుకోవడాన్ని లెక్కించండి.

ఒక నిమిషానికి హృదయం ఎన్ని సార్లు కొట్టుకొంటుంది. మీ చేతిని ఎదపై పెట్టి కొట్టుకోవడాన్ని లెక్కించండి.

నీ శరీరంలో రక్తప్రసరణం సరిగ్గా జరగడానికి కాయగూరలు, పండ్లను నిత్యం సేవించండి, ప్రతిరోజు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోండి.

జీర్ణక్రియ :

ప్రతిరోజు మీరు భోంచేస్తారు కదా? అది ఎక్కడికి పోతుంది ? ఏమవుతుంది. మీకు తెలుసా?



ప్రక్క చిత్రాన్ని గమనించండి. మీరు సేవించిన ఆహారం నోటి ద్వారా అవయవం నుండి అవయవానికి వెళ్ళుతుంది. ఈ అవయవాలు ఏవో చిత్రం చూసి ఇక్కడ రాయండి.

1.
2.
3.
4.
5.
6.
7.

© KTBS NOT TO BE REPUBLISHED

అవయవాల పేరు రాశారుకదా? మీ నోటిలోని భాగాలను పేర్కొనండి?

_____

ఆహారాన్ని నమలడానికి నోటి యొక్క ఏ భాగం సహాయపడుతుంది?


_____

నాలుక పని ఏమిటి?


_____



నోటిద్వారా మీరు సేవించిన ఆహారాన్ని పండ్లు నమిలి చిన్న కణాలుగా చేస్తాయి.




మెత్తగా అయిన ఆహారం అన్ననాళం ద్వారా కడుపు (జఠరం) లో చేరుతుంది.



ఆహారం కడుపులో చాలావరకు జీర్ణమవుతుంది. ఆహారం కడుపులో సుమారు మూడు గంటలసేపు ఉంటుంది.

ఈ ఆహారం తరువాత చిన్న ప్రేగులకు వెళ్ళి ఇంకొంచెం జీర్ణమవుతుంది. జీర్ణమైన ఆహారం చిన్న ప్రేగుల ద్వారా రక్తంలో చేరి, శరీరపు అన్ని భాగాలకు చేరవేస్తుంది.





జీర్ణంకాని ఆహారం పెద్ద ప్రేగులో కలిసి మలం రూపంలో గుదద్వారం ద్వారా బయటికి త్రోయబడుతుంది.

ఆహారం జీర్ణమై రక్తాలో కలుసు చెరు క్రియను **జీర్ణక్రియ** అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

ఆట-ఆడండి.

- జీర్ణ క్రియలో పాల్గొన్న అవయవాల పేర్లను రాసి ఒక డబ్బాలో వేయండి.

స్నేహితులకు డబ్బానుండి ఒక్కొక్కటే చీటి తీసుకోమని చెప్పండి.
అందులో రాసిన అవయవం యొక్క ఒక పనిని చెప్పమని తెలపండి.
ఆటను వునరా వర్తనంచేయండి. అవసరమైతే ఉపాధ్యాయుల సహాయాన్ని పొందండి.

చదివి - తెలుసుకోండి;

ఉత్తమ ఆహారపు అలవాట్లు


- భోజనం చేయుటకు ముందు, తరువాత చేతులు- కాళ్ళను కడగండి.
- బీన్స్, ముల్లంగి మొదలగు పీచు పదార్థాలను సేవించండి.
- శుద్ధమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని సేవించండి.
- ప్రతి ఆహారం సేవించిన తరువాత నోరు, పండ్లు, నాళికను శుభ్రపరచుకోండి.
- ఆహారాన్ని బాగా నమిలి మింగండి.
- ఒక ఆహారం సేవించిన తరువాత మరొక ఆహారం సేవనకు మూడునుండి నాలుగు గంటల అంతరం ఉంటే ఉత్తమం.

@KTBS NOT TO BE REPUBLISHED


కింది చిత్రంలో సూచించిన అవయవం పనిని దాని ఎదురుగా చూపించిన స్థలంలో రాయండి.












@KTBS
NOT TO BE REPUBLISHED

విసర్జన క్రియ :

ఇంటిలో జరుగు కార్యక్రమాల వలన చెత్త ఏర్పడుతుంది ఈ చెత్తను మనం రోజు బయట పడవేస్తాం అదేవిధంగా మనదేహానికి పనికిరాని కొన్ని వస్తువులు జీర్ణక్రియ మొదలగు క్రియలవల్ల శరీరపు వివిధ భాగాలలో ఉత్పత్తి అవుతాయి. అవే కలుషితాలు.

శరీరంలో ఏర్పడు కలుషితాలు శరీరంలోనే నిలిచిపోతే మన శరీరం కొన్ని రోగాలకు గురియగుతుంది. కావున శరీరంలో ఉత్పత్తియగు కలుషితాలను శరీరం చర్మం, ఊపిరితిత్తుల ద్వారా బయటికి పోవునని మీకు తెలుసు. ఇవే విసర్జన అవయవాలు.

మూత్రం ద్వారా కూడా శరీరం కలుషితాలను బయటికి పంపుతుంది. దీనికి సహాయం చేయు విసర్జనా అవయవాల గురించి తెలుసుకొందాం.



పై చిత్రాన్ని గమనించి, దీని భాగాలను కింద రాయండి.

1) _____

2) _____

3) _____

4) _____

వెన్నెముక రెండు ప్రక్కల్లో ఒక జత మూత్రపిండాలు ఉంటాయి. ఇవి రక్తాన్ని వడగట్టి, శరీరానికి పనికిరాని వస్తువులను ద్రవరూపంలో పట్టుకొని ఉంటాయి. ఈ కలుషితాలు మూత్రనాళం ద్వారా మూత్రపిండాలకు చేరుతాయి. తరువాత మూత్రద్వారం ద్వారా మూత్రం రూపంలో కలుషితం శరీరంనుండి బయటికి పోతుంది.

కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

శరీరంనుండి బొగ్గుపులుసు వాయువును బయటికి పంపు అవయవం ఏది?

_____

వ్యర్థ పదార్థాలను (కలుషితాలు) చెమట రూపంలో బయటికి పంపు అవయవం ఏది?

_____

వ్యర్థపదార్థాలను (కలుషితాలు) ద్రవరూపంలో బయటికి పంపు అవయవం ఏది?

_____

@KTBS NOT TO BE REPUBLISHED



చదివి- తెలుసుకోండి

- నియమితంగా మూత్రాన్ని విసర్జించండి.
- ప్రతిరోజు స్నానంచేసి, శుభ్రమైన దుస్తులను దరించండి.
- అప్పుడప్పుడు చేతులు- కాళ్ళను కడగండి. ఇలా చేయడంవల్ల చెమట ద్వారా బయటికివచ్చి, సేకరణ అయిన వ్యర్థపదార్థాలు కొట్టుకొనిపోతాయి. చర్మం స్వచ్ఛమై చెమట రంధ్రాలు బాగా తెరుచుకొంటాయి.
- రోజుకు 2 లీటర్ల నీళ్ళు త్రాగండి. దీనివల్ల చెమట, మూత్రం ద్వారా కలుషితాలు శరీరంనుండి బయటికి పోతాయి.

శ్వాసక్రియ, రక్తప్రసరణ, విసర్జన క్రియ, జీర్ణక్రియ పనులను చేయు మన శరీరం అద్భుత యంత్రం అని తెలుసుకున్నారు కదా. మీ శరీరం సరిగ్గా పనిచయాలంటే మీరు ఏం చేయాలో చదివి తెలుసుకోండి.



చదివి- తెలుసుకోండి ;

- నిర్దిష్ట సమయంలో ఆహారసేవనం- మల- మూత్ర విసర్జన చేయు అలవాటు చేసుకోండి.
- ప్రతిరోజు ఆటలు ఆడండి, వ్యాయామం చేయండి, నడవడానికి అలవాటు చేసుకోండి.
- ఆహారాన్ని హిత మితంగాసేవించండి. వేంపుడు చేసిన పదార్థాలను, తీపి పదార్థాలను ఎక్కువగా తినకండి.
- ప్రతిరోజు స్నానం చేసి, శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోండి. ప్రతిరోజు ఉతికిన శుభ్రమైన దుస్తులను ధరించండి.

మీకివి తెలుసా?

- మన శరీరంలో 206 ఎముకలు ఉన్నాయి. 600కు పైగా కీళ్ళు ఉన్నాయి.
- మీరు మూడే అడుగుల ఎత్తువున్నా కూడా, మీ శరీరంలోగల ప్రేగులు 20 అడుగుల పొడవు ఉంటాయి. అవి స్ప్రింగ్‌లాగా చుట్టుకొని ఉంటాయి.
- మన గుండె నిమిషానికి 70 సార్లు కొట్టుకొంటుంది. ఒకరోజుకు ఒక లక్ష సార్లు కొట్టుకొనును.
- ఊపిరితిత్తులలో సుమారు 3 లీటర్ల గాలి నిండిఉంటుంది.
- మానవుని శరీరంలో సుమారు 5 లీటర్లంత రక్తంఉంటుంది.
- ఒకసారి రక్తదానం చేసిన తరువాత మళ్లీ శరీరంలో ఉత్పత్తియగును. దీనికి 4 నుండి 5 వారాలు కావాలి.

NOT TO BE REPUBLISHED @KTRS

పాఠం-14

రహదారి నియమాలు


K6H6D9

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- రహదారి సంకేతాలు, సురక్షతా నియమాలు, వాటిని అనుసరించాల్సిన ఆవశ్యకత గురించి తెలుసుకుంటారు.


మీరు రహదారులలో నడిచేటప్పుడు లేదా వాహనాలలో వెళ్ళేటప్పుడు రహదారి ప్రక్కలో చాలా ఫలకలు చూసి ఉంటారు. వాటిని ఎందుకు వేసి యంటారో మీకు తెలిసిందా? కింది ఈ చిత్ర- కథను చదవండి.

సవితా, ఫాతిమా, నీరజ్, మేరి, మరియు వారి ఉపాధ్యాయులు పాదచారిమార్గంలో నిలబడి ఉన్నారు. సంచార పోలీస్, వాహనాల సంచార నియంత్రణ చేస్తున్నాడు.




© @KTBS NOT TO BE REPUBLISHED


ఇంతలో మరొక సంచార పోలీస్ వారి దగ్గరకు వచ్చారు. ఉపాధ్యాయుడు వారి పరిచయం చేసుకున్నారు.



NOT TO BE REPUBLISHED


ఇంతలో నీరజ్ సంకేత దీపాన్ని చూశాడు





@KTE... NOT TO BE REPUBLISHED

అంతలో సంకేత దీపంలో ఎరుపు దీపం వెలిగింది. ఉపాధ్యాయుడు మరియు పిల్లలు దాటవలసిన రహదారిలో వాహనాలు నిలబడ్డాయి.



అందరూ జీబ్రాపట్టీ ద్వారా రోడ్డును దాటారు



సంచార నియమాలు తెలుసుకుని పిల్లలు సంతోషపడి పాఠశాలకు వెళ్ళారు.

NOT TO BE REPUBLISHED

చిత్ర కథ చదివారు కదా? సవితా, ఫాతిమా, నీరజ్ మరియు మేరి రోడ్డు ప్రక్కల వేసిన కొన్ని సంకేతాలు, వాటి సూచనలను సంచార పోలీసులను అడిగి తెలుసుకున్నారు? మీరు కూడా తెలుసుకున్నారు కదా? అలాగయితే కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

- పాదచారులు రోడ్డును ఎక్కడ దాటాలి?

  _____

  _____

- సంకేత దీపంలో ఏ రంగు దీపాలున్నాయి?

  _____

  _____

  _____

- సంకేత దీపాలనుండి కలిగే ఒక ప్రయోజనం రాయండి.

  _____

- మీరు పాఠశాలకు వచ్చే దారిలో సంకేత దీపాలున్నాయా?

  _____

- మీరు రోడ్డు దాటునప్పుడు తీసుకొను జాగ్రత్తలు ఏవి ఎందుకు?

  _____

  _____

  _____

  _____

©KTBS
NOT TO BE REPUBLISHED

రహదారి ప్రక్కలో వేయు కొన్ని సంకేతాలు, వాటి సూచనలు ఇవ్వబడ్డాయి. వాటికి గీతగీసి, జతపరచండి.

అ	ఆ
	రోడ్డుమీద ఉబ్బు ఉంది. మీ వాహన వేగమితి తక్కువ చేయండి.
	లెవెల్ క్రాసింగ్ గేట్. తెరవబడి ఉన్నదో, మూయబడినదో దృవ పరచుకొని ప్రయాణించాలి.
	ఎడమవైపు ప్రయాణించాలి.
	ముందు ఆసుపత్రి ఉంది. వాహనవేగం తక్కువ చేయండి.
	వాహనాలు నిలపవచ్చు.
	నిధానంగా ప్రయాణించాలి.
	గట్టిగా శబ్దం చేయకూడదు.

@KTBS NOT TO BE REPUBLISHED

మనం సురక్షితంగా సంచరించడానికి ఉన్న నియమాలే "సంచార

నియమాలు" మనకు, వాహనాల కొరకు రోడ్లలో అక్కడక్కడ సంకేతాలు, సూచనా ఫలకలను వేసి ఉంటారు.

రహదారి నియమాలు పాటించడం వలన కలిగే రెండు ప్రయోజనాలు కింద రాయండి.

1) _____



2) _____

కింది పట్టికలో పాదచారులు అనుసరించాల్సిన కొన్ని రహదారి నియమాలు ఇవ్వబడ్డాయి. సరియైన దాని ముందు (✓). గుర్తు వేయండి. తప్పు అయితే దాని ముందు స్థళంలో సరి చేసి రాయండి.

క్ర. సం	రహదారి నియమాలు	సరి	తప్పు	సరిచేసిన ఉత్తరం
1.	రోడ్డు దాటడానికి జీబ్రా పట్టీని ఉపయోగించాలి			
2.	సంకేత దీపాలు లేనివైపు రోడ్డుకు ఎడమ -కుడివైపుల వాహనాలు ప్రయోగిస్తున్ననూ రోడ్డు దాటవచ్చు.			
3.	రైలు వచ్చేటప్పుడు రైల్వే లెవెల్ క్రాసింగ్ దాటవచ్చు.			
4.	రోడ్డు మధ్యలో ఆటలు ఆడకూడదు.			
5.	వాహనాలు ప్రయోగిస్తున్నప్పుడు ఎక్కవచ్చు లేదా దిగవచ్చు			
6.	వరుసగా నిలబడి వాహనం ఎక్కాలి.			
7.	పాదచారులు రోడ్డుకు కుడి వైపున నడవాలి.			

© SCERT, AP
NOT TO BE REPUBLISHED

కింద ఇవ్వబడిన సంకేత ఫలకాలను మీ ఊరిలో ఎక్కడెక్కడ వేయవచ్చో, ఖాళీ స్థలంలో రాయండి. ఒక ఉదాహరణ రాయబడినది. గమనించండి.

సంకేతం	వేయవలసిన స్థళం
	మా పాఠశాల దగ్గర వేసి ఉంటారు.
	
	
	
	
	
	



చదివి తెలుసుకోండి

రహదారి నియమాలను పాటించినచో మనం ఇబ్బందులకు గురికాము. సంచార నియమాలను సరిగ్గా అనుసరిస్తే ప్రమాదాలను తప్పించవచ్చు.

@KTBS NOT TO BE REPUBLISHED

ఇండ్లలో, పాఠశాలలో సంభవించు కొన్ని ప్రమాదాల గురించి, మీరు ఇదివరకే తెలుసుకొన్నారు. **ఉదాహరణకు**, విద్యుత్ ఉపకరణాలు, గ్యాస్ పొయ్యి, చాకు, బ్లేడు, కత్తిపీట మొదలగువాటిని జాగ్రత్తగా ఉపయోగించనిచో అపాయాలకు గురియగు సంభవాలున్నాయి. మీకు తెలిసిన 5 ప్రమాద సన్నివేశాలను కింది పట్టికలో రాయండి. వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు రాయండి.

క్ర.సం.	ప్రమాదాల సన్నివేశం	జాగ్రత్తలు
1		
2		
3		
4		
5		

@KTBS NOT TO BE REPUBLISHED

మీకివి తెలుసా?

- వాహనాల సంచార రద్దీ తక్కువ చేయడానికి, ఇంధనాలు పొదుపు చేయడానికి, వాయు కాలుష్యం తప్పించడానికి బెంగుళూరులో **"బస్ దినోత్సవం"** ఆచరించబడుతున్నది. బస్ దినోత్సవం రోజు స్వంత వాహనాలు గల చాలామంది బస్‌లలోనే సంచరిస్తారు.
- ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఒక వారం రవాణా సంస్థవారు **రహదారి సురక్షతా వారోత్సవాలు** ఆచరిస్తారు".
- నగర ప్రదేశాలలో రవాణా శాఖవారు పాఠశాల పిల్లలకు సంచార నియమాల గురించి, తర్ఫీదులనిస్తారు.
- రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్స కొరకు మన రాష్ట్రంలో 108 సంఖ్యగల అంబులెన్సు వాహనపు ఉచిత వ్యవస్థ ఉంది.

పాఠం-15

రవాణా - సంపర్క సాధనాలు

Q4S3Q9



ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- రవాణాలో ప్రాణులను ఉపయోగించడం గుర్తిస్తారు.
- ప్రాణుల గురించి సంవేదనా (జ్ఞాన) శీలులై నడుచుకుంటారు.
- కాల- కాలానికి మార్పుచెందిన వివిధ రకాల సంపర్క సాధనాలను గుర్తిస్తారు.

కింద ఇవ్వబడిన చిత్రాలను గమనించండి. ఇక్కడ కనిపించు ప్రత్యేకతలు రాయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

@KTBS NOT TO BE REPUBLISHED

- మీ ఊరిలో ప్రాణులను రవాణాకు ఉపయోగిస్తున్నారా?

  _____


- ఏ ఏ ప్రాణులను ఉపయోగిస్తారు?

  _____


- వాటిని ఏ ఏ పనులకు ఉపయోగిస్తారు?


  _____


కింది చిత్రాలను గమనించండి. ప్రయాణాలలో జరిగిన మార్పులను గుర్తించి, క్రమసంఖ్య వేయండి.













వెనుకటి (ప్రాచీన) కాలంలో రవాణా కొరకు ఉపయోగిస్తున్న ప్రాణులు పేర్లు తెలుసుకొని రాయండి.

రవాణా కొరకు ప్రస్తుతం ఉపయోగిస్తున్న ప్రాణులు ఏవి? తెలుసుకొని రాయండి.

రవాణాలో అప్పుడు మరియు ఇప్పుడు ప్రాణులు ఉపయోగించడంలో ఉన్న వ్యత్యాసం ఉందా? పెద్దల సహాయంతో రాయండి.

_____


_____

_____

@KTBS NOT TO BE REPUBLISHED

మీ ఊరిలో రవాణా కొరకు ఉపయోగించు ప్రాణులను ఎలా చూసుకుంటున్నారో రాయండి.

రవాణా కొరకు ఉపయోగించు ప్రాణులను ఎలా పోషించాలో, పెద్దల సహాయంతో తెలుసుకొని రాయండి.



చదివి- తెలుసుకోండి


రవాణా కొరకు ఉపయోగించు ప్రాణులపై ప్రీతి, సంవేదనాశీలం (జ్ఞానం) మనకు ఉండాలి.


@KTBS NOT TO BE REPUBLISHED

రవాణా కొరకు ఉపయోగించు ప్రాణుల చిత్రాలను సేకరించి, కింది బాక్సులో అంటించండి.

©KTBS NOT TO BE REPUBLISHED

కింది చిత్రాన్ని సరిగ్గా గమనించండి. అక్కడ ఇవ్వబడిన వివరాలను చదివిన తరువాత జతపరచండి. ఒక ఉదాహరణ ఇవ్వబడినది.





మీ ఊరిలోని తపాలా కార్యాలయం సందర్శించండి. లేదా పోస్టుమ్యాన్‌ను కలిసి కింద ఇవ్వబడిన విషయాల గురించి, వివరాలు సేకరించి, రాయండి.




తపాలా బిళ్ళ	
లేఖ (జాబు)	
పార్శిల్	
స్పీడ్ పోస్ట్	

@KTBS NOT TO BE REPUBLISHED

మీ ఊరి జాతరకు రావాలని మీ మిత్రులకు చిరునామాతో కూడిన లేఖ రాసి తపాలా డబ్బాలో వేయండి.

	గారికి _____ _____ _____

కింద ఇవ్వబడిన చిత్రాలను సరిగ్గా గమనించండి. మీరు, మీ ఇంటివాళ్ళు ఉపయోగించు కింది సంపర్కాలకు(✓) గుర్తు వేయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

వెనుకటి కాలంలో, ప్రస్తుత కాలంలో ఉపయోగిస్తున్న సంపర్క సాధనాల గురించి పెద్దల నుండి తెలుసుకొని రాయండి.


వెనుకటి కాలంలో ఉపయోగిస్తున్న సంపర్క సాధనాలు	ప్రస్తుత కాలంలో ఉపయోగిస్తున్న సంపర్క సాధనాలు

ఏమైనా వ్యత్యాసాలున్నాయా? గమనించండి.



చదివి- తెలుసుకోండి

కింది చిత్రాలు చూచి, వివరాలు చదవండి.

	రాయడం ద్వారా తపాలా కార్యాలయం సహాయంతో పంపు సంపర్క సాధనం.
	చాలా దూరంలో ఉన్నవారితో నేరుగా మాట్లాడి సంపర్కించగల సాధనం
	దేశ- విదేశాల ప్రతి దినపు వార్తలు, సమాచారాలు తెలుసుతోగల సంపర్కసాధనం
	ప్రాంతీయ మరియు దేశ- విదేశాల వార్తలు, వినోదాలు మొదలగునవి చూచి, విని తెలుసుకోవడానికి సాధ్యపడు ఆకర్షణీయమైన సంపర్క సాధనం.
	వినోదంతో పాటు ప్రాంతీయ మరియు దేశ- విదేశాల వార్తలు, సమాచారాలు విని తెలుసుకొను సంపర్క సాధనం.
	ప్రపంచంలోని ఏదైనా సమాచారాన్ని చాలా వేగంగా పొందగల లేదా పంపగల అద్భుత సంపర్కసాధనం.

©KTBS NOT TO BE REPUBLISHED

వివిధ రకాల సంపర్క సాధనాల చిత్రాలు సేకరించి, అంటించండి. ప్రతి చిత్రం కింద దాని పేరు, దాని గురించి ఒకటి/ రెండు వాక్యాలు రాయండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

చదివి- తెలుసుకోండి

కనిపెట్టినవారు

• రైట్ సోదరులు	-	విమానం
• గ్రహం బెల్	-	దూరవాణి
• చార్లెస్ బ్యాబేజ్	-	గణక యంత్రం
• జాన్ బైయర్డ్	-	దూరదర్శన్
• మార్కోని	-	రేడియో

మీకివి తెలుసా?

- రైలు రవాణా భారతదేశ ప్రధాన రవాణా సాధనం.
- భారత దేశంలో మొట్ట మొదట 1853 లో ముంబయి నుండి థాణెవరకు 34. కి.మీ దూరం రైలు చలించినది.
- ఇసుకలో సంచరించడానికి ఒంటె శరీర నిర్మాణం అనుకూలంగా ఉంటుంది. దీనిని ఎడారులలో రవాణాకు ఎక్కువగా ఉపయోగిస్తారు. అందువల్లనే దీనిని **ఎడారి ఓడ** అని పిలుస్తారు.
- సబ్ మెరిన్ (జలాంతరామి సముద్రపు లోతులో సంచరించు నౌక.
- ఆకాశ నౌకలలో భూమి నుండి పైకి వెళ్ళి అధ్యయనం జరపవచ్చు.
- దిననిత్యం వచ్చుపత్రిక - దినపత్రిక, ఏడు రోజుల కొకసారి వచ్చు పత్రిక - వార పత్రిక. పదహైదు రోజుల కొకసారి వచ్చు పత్రిక - పక్ష పత్రిక, నెలకొకసారి వచ్చు పత్రిక - మాస పత్రిక.
- రవాణాకు ఉపయోగించిన మొట్ట మొదటి ప్రాణి కుక్క.
- ప్రపంచంలో కొన్నిరైళ్ళు గంటకు 350 కి.మీ. కంటే ఎక్కువ వేగంగా చలిస్తాయి. వీటిలో ప్రయాణిస్తే బెంగుళూరు నుండి హుబ్లికి కేవలం ఒక గంటలో చేరవచ్చు.

©KTRS NOT TO BE REPUBLISHED

పాఠం- 16


మారుతున్న కుటుంబాలు

P9Z9P9

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- ప్రజలు ఒకటిగా నివసించు వ్యవస్థలో కాలక్రమేణ జరిగిన మార్పులను గుర్తిస్తారు.
- మార్పులను సరళ వంశ వృక్షంలో నమోదు చేస్తారు.

గత సంవత్సరపు రామయ్య గారి కుటుంబం గురించి చిత్రంలో చూపించ బడినది. సరిగ్గా గమనించండి.



©KTBS NOT TO BE REPUBLISHED

ఈ కుటుంబంలో ఎంత మంది ఉన్నారు?

_____

రామయ్యకు ఎంతమంది పిల్లలు? ఎవరెవరు?


_____

_____

గోపికి ఎంతమంది పిల్లలు? ఎవరెవరు?

_____

_____



@KSCERT NOT TO BE REPUBLISHED

రామయ్య కుటుంబంలో జరిగిన మార్పులను గమనించండి.

గోపి కుటుంబం వేరే ఊరికి వెళ్ళడానికి కారణమేమి?

_____

_____

పింకి వేరే నగరానికి ఎందుకు వెళ్ళుతుంది?

_____

శీలా ఎందుకు ఈ కుటుంబానికి వస్తున్నది?

_____

సురేశ్ కుటుంబంలోని, కొత్త సభ్యుడు ఎవరు?

_____

రామయ్య కుటుంబపు వంశవృక్షం రాయండి. కుటుంబం నుండి బయటికి వెళ్ళిన వారికి వృత్తం గీయండి. వచ్చిన వారికి చదరం గీయండి. రామయ్య కుటుంబంలో జరిగిన మార్పులను గుర్తించండి.

ఈ సంవత్సరం రామయ్య కుటుంబ సభ్యులు సంఖ్య ఎంత? ఎందుకు?

_____

_____



చదివి- తెలుసుకోండి.

కుటుంబంలోని కొందరు కొన్ని కారణాల వలన వేరే ఊర్లకు వెళ్తుంటారు. కొత్త సభ్యులు కుటుంబానికి వచ్చి చేరుతుంటారు.

@KTBS NOT TO BE REPUBLISHED

మీ కుటుంబ వంశ వృక్షం రాయండి.

మీ కుటుంబంలో కొత్తగా ఎవరైనా సభ్యులు చేరింటే, వంశవృక్షంలో వారికి '△' గుర్తు వేయండి. వారి వివరాలు కింది పట్టికలో రాయండి.


పేరు	సంబంధం	వచ్చిన ఊరు	రావడానికి కారణం

మీ కుటుంబం నుండి ఎవరైనా సభ్యులు వేరే ఊర్లకు వెళ్ళింటే, వారికి '○' గుర్తు వేయండి. వారి వివరాలను కింది పట్టికలో రాయండి.

పేరు	సంబంధం	ప్రస్తుతం ఉన్న ఊరు	వేరే ఊరు వెళ్ళడానికి కారణం

@KTBS NOT TO BE REPUBLISHED

కింద రెండు కుటుంబాల సరళమైన వంశవృక్షం ఇవ్వబడినది. దీనిలో '○' లో చూపించినవారు ఈ కుటుంబం నుండి వేరుగా వెళ్ళారు '△' లో ఉన్నవారు ఈ కుటుంబానికి వచ్చి చేరినారు. వీటిని గమనించండి.



సలీం మరియు ఫాతిమాకు ఎంతమంది పిల్లలు?


_____

సలీం కుటుంబంలో ప్రస్తుతం ఎంతమంది ఉన్నారు?

_____

సలీం కుటుంబం నుండి వేరే కుటుంబానికి ఎంతమంది వెళ్ళారు?

వేరే కుటుంబం నుండి సలీం కుటుంబానికి ఎంత మంది వచ్చారు?



రాజు కుటుంబంలో ఎంత మంది ఉన్నారు?

రాజు కుటుంబానికి ఎంత మంది వచ్చారు?

రాజు కుటుంబం నుండి ఎంత మంది బయటికెళ్ళారు?

© SCERT NOT TO BE REPUBLISHED

సలీం మరియు రాజు కుటుంబంలో ఏ కుటుంబం పెద్దది. ఎందుకు?

పెద్దల సహాయంతో నాలుగు సంవత్సరాల వెనుకటి మీ వంశవృక్షం రాయండి. ప్రస్తుతం మీ కుటుంబ వంశవృక్షం రాయండి.

4 సంవత్సరాల వెనుకటి వంశవృక్షం	ప్రస్తుత వంశవృక్షం

@KTBS
NOT TO BE REPUBLISHED

మీరు రాసిన రెండింటినీ పోల్చి జవాబు రాయండి.

అప్పటి మరియు ఇప్పటి మీ కుటుంబాలలో పెద్ద కుటుంబం ఏది?

ఈ నాలుగు సంవత్సరాలలో మీ కుటుంబంలో ఏమైనా మార్పు ఉందా? లేదా? మార్పు జరిగింటే కారణం రాయండి.

_____

_____

_____

_____

మీ ఇంటి చుట్టు ప్రక్కల కుటుంబాలను గమనించండి. ఒక పెద్ద కుటుంబం, ఒక చిన్న కుటుంబపు సరళ వంశవృక్షం గీయండి.

పెద్ద కుటుంబం	చిన్న కుటుంబం

@KTBS
NOT TO BE REPUBLISHED

పెద్దల సహాయంతో కుటుంబ సభ్యులు వేరే ఊర్లకు వెళ్ళి నివసించడానికి గల కారణాలను పట్టీ చేయండి.

_____

_____

_____

_____

_____

మీకివి తెలుసా?

- ధారవాడకు 25 కి.మీ. దూరంలోనున్న లోకూరు అను గ్రామంలో 7 తరాల నుండి ప్రజలు ఒకే కుటుంబంలో నివసిస్తున్నారు. ప్రస్తుతం ఈ పెద్దకుటుంబ సభ్యుల సంఖ్య 180 మంది.
- ఎమ్.ఎమ్. పారిశ్రామిక కుటుంబంగా గుర్తించబడిన కృష్ణమూర్తిగారి కుటుంబంలో 40 మంది ఉన్నారు. వీరు బెంగళూరులో నివసిస్తున్నారు.
- పరస్పర అసహకారాలు, పొందుకొని పోవడంలో లోపాలు, పనుల పంపకంలో అసమానత్వం, క్రొత్త- క్రొత్త అవసరాలు మొదలగువాటి నుండి పెద్ద కుటుంబాలు చిన్న కుటుంబాలుగా మార్పుచెందాయి.
- 3 తరాల వంశవృక్షం లేదా సమాచారాన్ని అనేక వ్యవహారాలలో, ధార్మిక విధి విధానాలలో ఉపయోగిస్తున్నారు.

© KTBS NOT TO BE REPUBLISHED

పాఠం - 17

ఇల్లే మొదటి పాఠశాల

Y1J7S7

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- మతం, విలువలు, సాంస్కృతిక ఆచరణలతో కూడిన ఒక చిన్న అంశమే కుటుంబం అని తెలుసుకుంటారు.
- కుటుంబ విలువలతో సమాజంలో జరిగిన మార్పులను గమనిస్తారు.



పవిత్ర

మా ఇంటిలో నాన్న ప్రతిరోజూ ఉదయం దేవుడి పూజ చేస్తారు. మేమంతా ఒకటిగా కూర్చొని రాత్రి భోజనం చేస్తాం. మా నాన్న నాకు, మా అన్నకు ఒకే విధమైన పుస్తకాలు, పెన్ను తెస్తాడు. అందరిని గౌరవించాలని, చేతకాని వారికి సహాయం చేయాలని చెప్పుతాడు, పండుగ దినాలలో పిల్లలకు మిఠాయిలు పంచుతాడు. మేము ప్రతి సంవత్సరం ఊరి జాతరకు వెళ్తాం.



రజియా

మాకు శుక్రవారం వస్తే పండుగే. శుక్రవారం మా అమ్మ, నేను ఇంట్లోనే నమాజు చేస్తాం. తమ్ముడు మా నాన్న, మసీదుకు వెళ్ళి నమాజు చేస్తారు. రంజాన్ పండుగప్పుడు పేదలకు సహాయం చేస్తాం. అందరినీ ఒకే విధంగా గౌరవించాలని అవ్వ చెప్పింది. అమ్మకు విరామం దొరికినప్పుడెల్లా నాకు అరబిక్ చెప్పిస్తుంది.



జాన్

మాకు ఆదివారం వేడుక (సంతోషకర) దినం. ఆ రోజు కుటుంబ సభ్యులందరూ చర్చికి వెళ్ళి ప్రార్థన చేసి వస్తాం. అమ్మ - నాన్నలు ఖాళీగా ఉండటంవల్ల అందరూ జతలో కూర్చొని భోజనం చేస్తాం. అమ్మకు విరామం దొరికినప్పుడంతా ఇల్లు అలంకరిస్తుంది. బైబిల్ చదువుతుంది, కథలు చెప్తుంది. నాన్న అందరితో స్నేహంగా మెలగాలని జగడాలు (కొట్లాట) చేయవద్దని చెప్పుతాడు.



చదవి-తెలుసుకోండి

వేర్వేరు మతాల ఆచరణలు వేర్వేరుగా ఉంటాయి. ఇవే ధార్మిక ఆచరణలు. ఆచరణలు ఏవైనను, పెద్దలను గౌరవించడం చేతకానివారికి సహాయపడటం, అందరికీ స్నేహం, ప్రీతి చూపడం మొదలగువాటిని అన్ని మతాలు నొక్కి చెప్పుతున్నాయి.

© SCERT NOT TO BE REPUBLISHED

ఇంతవరకూ మీరు పవిత్ర, రజియా, జాన్, కుటుంబాల గురించి తెలుసుకున్నారు. ఇప్పుడు మీ కుటుంబ ఆచరణల గురించి కింద రాయండి.

మీ ఇంటిలో ప్రతినిత్యం చేయు ఆచరణలు ఏవి?

ఇంటి పనులలో ఎవరు ఎవరికి సహాయపడుతారు?

మీరు మీ స్నేహితులతో, పెద్దలతో ఎలా ప్రవర్తించాలనేది మీ కుటుంబ సభ్యులు చెప్పుతారా?

మీ కుటుంబం ఆచరించు పండుగల గురించి రాయండి.




చదివి - తెలుసుకోండి

మతం విలువలు, సాంస్కృతిక ఆచరణలతో కూడిన ఒక చిన్న అంశమే కుటుంబం.

@KTBS NOT TO BE REPUBLISHED


కింది చిత్రల సంభాషణలను గమనించి, ప్రశ్నలకు జవాబులివ్వండీ.



కుటుంబంవారు ఉన్నత విద్య చదివించడం వలన సమాజానికి కలిగిన ఉపయోగమేమి?

_____


_____



సమాజానికి ఉపయోగమైన వృద్ధాశ్రమం నడపడానికి ప్రేరణ ఎక్కడి నుండి వచ్చింది?

_____

_____



© KTBS NOT TO BE REPUBLISHED

అమ్మ గుణాలు అనుసరించడం వలన పరిసరానికి, సమాజానికి కలిగిన సహాయమేమి?



చదివి- తెలుసుకోండి.

కుటుంబ విలువలు మార్పు చెందేకొద్దీ సమాజంలో అనేక మార్పులు జరుగుతుంటాయి.

ఉదాయరణకు : అన్ని క్షేత్రాలలో మహిళలు పని చేయడం.
బాల్య వివాహాలు తక్కువ కావడం.
విద్య పిల్లల ప్రాథమిక హక్కు కావడం.

మహాత్మా గాంధీజీగారి జీవితం గురించి, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదవండి. పెద్దలను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, కింది ప్రశ్నలకు జవాబులివ్వండి. గాంధీజీగారు కుటుంబంలో నేర్చుకున్న గుణాలు, విలువలు ఏవి?

ఇవి సమాజాన్ని సంస్కరించడానికి ఎలా సహాయపడ్డాయి?

©SCERT NOT TO BE REPUBLISHED

మీరు పెద్దవారైన తరువాత ఏమి కావాలనుకుంటున్నారు? ఎందుకు? దీనివలన సమాజానికలిగే ఉపయోగమేమి? రాయండి.

ఇవ్వబడిన కథను చదివి, కారణాలను రాయండి.



చదివి-తెలుసుకోండి.

ఇద్దరు పిల్లల కథ

ఊరినుండి వస్తున్న చంద్రణ్ణ దారి తప్పాడు. నడచి అలసిపోయిన అతను విశ్రాంతి పొందడానికి ఒక ఇంటి దగ్గరకు వచ్చాడు. ఇంటిలో ఉన్న బాలుడు ఇతనిని చూసి, పట్టుకోండి. ఇతని దగ్గర ఉన్నదాన్ని లాక్కోండి అని గట్టిగా అరిచాడు. చంద్రణ్ణ భయంతో పరుగెడుతూ దారిలోని చివరి ఇంటికి వచ్చాడు. అక్కడ ఉన్న బాలుడు ఇతనిని చూసి, రండి కూర్చోండి, విరామమిచ్చి, నీరు ఇవ్వనా? అని ఉపచారం చేశాడు. నీరు త్రాగి విశ్రాంతిపొందిన చంద్రణ్ణ తాను చూసిన ఇద్దరు బాలుర గురించి ఆలోచిస్తూ, తన ఇంటిదారి పట్టాడు.

చంద్రణ్ణను చూసిన మొదటి ''బాలుడు పట్టుకోండి'', లాక్కోండి అనడానికి కారణమేమి?

© KTBS NOT TO BE REPUBLISHED

చంద్రణ్ణ తాను చూసిన ఇద్దరు బాలురలో ఎవరిని మెచ్చుకున్నాడు? ఎందుకు?

_____

_____

_____

చంద్రణ్ణ చూసిన ఇద్దరు బాలురు వేర్వేరు విధంగా ప్రవర్తించడానికి కారణమేమి?

_____

_____

_____

మీకిది తెలుసా?

- జైనమతపు బహు ముఖ్య తత్వమైన అహింసను వారి ఆహార పద్ధతిలో కూడా చూడవచ్చు. వీరు శాఖాహారాన్ని కట్టుదిట్టంగా అనుసరిస్తారు. గడ్డలు, దుంపలు పొందడానికి వాటి, వేర్లను తుంచవలసినందువల్ల మొక్కలు చనిపోతాయని ఆ మతానుచరులు గడ్డలు, దుంపలు ఉపయోగించడంలేదు.

- బాల్యంలో తన కుటుంబంవారు ముఖ్యంగా తన తండ్రిగారు నేర్పిన క్రమశిక్షణ, ధైర్యం, సమర్పణా మనోభావం మొదలగు విలువలే కొడగుకు చెందిన కారియప్ప భారతదేశ మొట్ట మొదటి సేనా ముఖ్యస్థుడై ఎన్నుకోవడానికి సహాయపడ్డాయి. భారతీయ సైన్యంలో అత్యున్నత పదవిని అలంకరించిన, ఇద్దరిలో వీరే మొదటి వాడు.

- ప్రఖ్యాత సాహితివేత్త డి.వి.గుండప్పగారి పుత్రుడు బి జి ఎల్ స్వామిగారు పేరుగల వృక్షశాస్త్రజ్ఞుడు. తండ్రినుండి చాలామటుకు పొందిన సాహిత్య కౌశల్యాన్ని వృక్ష శాస్త్రానికి అలవరచుకొన్నారు. వీరు రాసిన **హసిరుహొన్ను** గ్రంథం ఇప్పటికీ వివరాలను ఒదిగిస్తున్నది. వేలాది మంది విద్యార్థులు దీనివల్ల ప్రయోజనం పొందారు. పొందుతున్నారు.

© KTBS NOT TO BE REPUBLISHED

పాఠం -18

U7L6K8

ప్రతియొక్కరూ ప్రసిద్ధులే

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల గుణాలు, విలువలు గుర్తిస్తారు.
- ప్రతి వ్యక్తి కూడా ప్రసిద్ధుడే అనుటను గుర్తిస్తారు.
- విశేష అవసరాలుగల వారిమధ్య సంవహన విధానాలను తెలుసుకుంటారు. వికలాంగుల గురించి సంవేదనాశీలులై స్పందిస్తారు.

లతా పాఠశాలలో వచ్చే వారంలో ప్రతిభా కారంజి కార్యక్రమం ఉంది. ఆరోజు ఉపాధ్యాయులు పిల్లల కొరకు కొన్ని పోటీలు నిర్వహించాలని నిర్ధారించారు పోటీల పట్టికను పాఠశాల సూచనా ఫలకలో వేశారు పాఠశాల వదిలిన తరువాత లతా, ఆమె స్నేహితులు కలిఫి దేనిలో పాల్గొనాలో చర్చను ప్రారంభించారు.

లతా : రాజు నీవు చిత్రాలు చాలా బాగా గీస్తావు. చిత్రకళా పోటీలో నీ పేరు ఇవ్వు.

రాజు : లతా, నీ కంఠం చాలా మధురంగా ఉంటుంది. నీవు పాటలుపాడు పోటీలో ఎందుకు చేరకూడదు?



© KTS NOT TO BE REPUBLISHED

మహమ్మద్ : రీటా, నీవు మట్టిలో బొమ్మలు బాగా చేస్తావు. బంకమణ్ణు మాదరీల తయారీలో నీవు చేరు.

రీటా : మహమ్మద్ నాటకం బాగా వేస్తాడు. లతా అతని పేరు ఎందుకు ఇవ్వకూడదు?

ఇలా చర్చించి, ఎవరు ఏ పోటీకి చేరాలో తీర్మానించుకొన్నారు.

కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

లతా, రాజు ఏ పోటీలలో చేరాలని ఆలోచించారు?

_____

_____

మహమ్మద్ ఏ పోటికి చేరితే మంచిదని రీటా చెప్పింది?

_____

_____

రీటా ఎందుకు మణ్ణు మాదరి పోటీలో చేరాలని మహమ్మద్ చెప్పాడు?

_____

_____

మీ పాఠశాలలో **ప్రతిభా కారంజి** జరిగితే నీవు ఏ పోటిలో పాల్గొంటావు? ఎందుకు?

_____

_____

_____

మీలో ఇంకేమి విశేష లక్షణాలున్నాయి? రాయండి.

_____

_____

_____

@KTBS NOT TO BE REPUBLISHED

మీ స్నేహితులలో ఉన్న విశేష లక్షణాలను పట్టీ చేయండి.

ఉదాహరణ:

స్నేహితుల పేర్లు	విశేష లక్షణాలు
రాము	బాగా అభినయం చేస్తాడు.

మీ కుటుంబ సభ్యుల పేర్లు రాయండి. వారిలో మీరు మెచ్చుకొను గుణాలు రాయండి.


సభ్యుల పేర్లు	మెచ్చుకొను గుణాలు

@KTBS NOT TO BE REPUBLISHED

బాల్యంలోనే నైపుణ్యాలు గుర్తించండి. దానికి సరియైన అవకాశాలు, ప్రోత్సాహం ఇవ్వడం వలన ఆయా క్షేత్రాలలో పేరుగాంచిన కొంతమంది మహనీయులు, మహిళలు మన కర్నాటక రాష్ట్రంలో ఉన్నారు. ఇక్కడ నలుగురి పరిచయం ఇవ్వబడినది.


చదివి - తెలుసుకోండి

డా. రాజ్‌కుమార్



తన అభినయం, గాయన నైపుణ్యంతో డా. రాజ్‌కుమార్‌గారు కన్నడ చిత్రరంగంలో ప్రసిద్ధులైనారు. 200 కంటే ఎక్కువ చిత్రాలలో నటించిన ఈ మేరు నటుడు ప్రఖ్యాతిగాంచిన దాదా సాహెబ్ పాల్కె ప్రశస్తి పొందిన మొదటి కన్నడిగుడు, కళా క్షేత్రంలో ప్రసిద్ధుడైన డా. రాజ్‌కుమార్‌కు అభినయం తన తండ్రినుంచి వచ్చిన వారసత్వం. వీరు తమ 8వ ఏటనే నాటకాలలో బాలనటుడుగా నటించారు.

కుప్పళ్ళి వెంకటప్ప పుట్టప్ప (కువెంపు)




కుప్పళ్ళిలో జన్మించిన వీరు జాతీయ కవిగా పేరు గాంచినారు. పాఠశాలలో ప్రతినిత్యం పాడు జయ భారత జననియ తనుజాతె నాడగీతను కువెంపు రాశారు. తన రచనా కౌశల్యంతో జ్ఞాన పీఠ ప్రశస్తి పొందిన మొదటి కన్నడ కవి అనే పేరు వీరికుంది. వీరు పిల్లలకొరకు కిందరజోగి, నన్నగోపాల, అమలన కథ మొదలగునవి రాశారు. సాహిత్య క్షేత్రంలో పేరుగాంచిన కువెంపుగారికి బాల్యంలోనే సరియైన చదివే, రాసే అభ్యాసం ఉండేది.



కిత్తూరు రాణి చెన్నమ్మ

బెల్గాం జిల్లా కాకతిలో జన్మించిన చెన్నమ్మ బాల్యంనుండే ధైర్యశాలి చిన్న వయస్సులోనే గుర్రపు సవారి, కత్తిసాము, విల్లువిద్యలలో ఈమెకు చాలా ఆసక్తి. అందువల్లనే బాల్యంలోనే యుద్ధ నైపుణ్యం రూఢీ చేసుకున్న ఈమె కిత్తూరికి రాణి అయింది. మల్లనర్జనుడి కాలానంతరం ఆంగ్లేయులతో సాహసంతో పోరాడి వీర మహిళ అనిపించుకొన్నారు.

గంగూబాయి హానగల్



ధారవాడలో జన్మించిన గంగూబాయిగారు తన గాన నైపుణ్యంతో సంగీత కళలో ఉన్నత శిఖరాలకు ఎదిగి భారతదేశంలోనే ఇంటి దేవత అయ్యారు. వీరికి 13 సంవత్సరాల వయస్సు అయినప్పుడు వీరి తల్లి-దండ్రులు వీరి గాననైపుణ్యం గుర్తించి సంగీత పాఠశాలలో చేర్పించారు. కర్నాటక సంగీతం, హిందుస్తాని సంగీతం నేర్చుకున్న వీరు భారతదేశంలోని అనేక చోట్ల సంగీత కచేరీలు నిర్వహించారు. అనేక ప్రశస్తులను పొందారు. వీరు ఆకాశవాణిలో అనేక సంగీత కార్యక్రమాలు ఇచ్చారు హిందుస్తాని గానంలో వీరికి అత్యున్నత స్థానం ఉంది. తమవిశిష్ట గుణాలు, నైపుణ్యాలతో కన్నడనాడులోని అనేకులు ప్రసిద్ధులైనారు. ఇలాంటి ప్రసిద్ధ వ్యక్తుల గురించి పాఠశాలలో లేదా గ్రంథాలయంలో లభించు పుస్తకాలను చదవండి.

© SCERT NOT TO BE REPUBLISHED

తమ్మ విశిష్టలక్షణాలు, నైపుణ్యాలతో కన్నడనాడుకు చెందిన అనేక మంది ప్రసిద్ధులైనారు. ఇలాంటి ప్రసిద్ధ వ్యక్తుల గురించి పాఠశాల లేదా గ్రంథాలయంలో లభించు పుస్తకాలు చదవండి.

మీ ఊరిలో తమ విశిష్ట లక్షణాలు లేదా నైపుణ్యాలతో పేరుగాంచిన వ్యక్తుల పేర్లు పట్టీ చేయండి. ఆ వ్యక్తుల లక్షణాలు లేదా నైపుణ్యాలను పెద్దల సహాయంతో తెలుసుకొని రాయండి.

ప్రసిద్ధ వ్యక్తులు	విశేష లక్షణాలు / నైపుణ్యాలు

@KTBS NOT TO BE REPUBLISHED

కర్నాటకలో ప్రసిద్ధులైన కవులు, కళాకారులు, విజ్ఞానులు, గాయకులు, సమాజ సంస్కర్తల గురించి పెద్దలు లేదా ఉపాధ్యాయులనుండి తెలుసుకోండి. వీరిని గురించిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయంనుండి పొంది చదవండి. మీకు అత్యంత ప్రియమైన ఒక ప్రసిద్ధ వ్యక్తిని గురించి నాలుగు వాక్యాలు రాయండి. వీరికి బాల్యంలో లభించిన ప్రోత్సాహం, సహకారాలను గుర్తించండి.

_____

_____

_____


_____

కొందరు శారీరక ఇబ్బందులు ఉన్ననూ, తమ విశిష్ట గుణాలు, నైపుణ్యాలతో తెలివిగా కొనసాగించి. ప్రపంచంలోనే పేరుగాంచారు. అలాంటివారిలో ఒకరిని గురించి ఇక్కడ వివరించడమైనది.



చదివి - తెలుసకోండి

థామస్ ఆళ్వా ఎడిషన్



ఎడిషన్ అను బాలుడు బడిలో గణితంలో చాలా వెనుకబడ్డాడు. పదాలను ఉచ్చరించడానికి చాలా కష్టపడేవాడు. ఈ బాలుడు బడిలో చేరిన మూడు నెలలకు జ్వరం వచ్చి, చెవి రోగంతో వినే సామర్థ్యం పోగొట్టుకొని, చెవిటివాడయ్యాడు. దీనివల్ల బడికి వెళ్ళడం ఆగిపోయింది. అతని తల్లి ఆ బాలునికి ఇంటిలోనే విద్యనిచ్చింది. ఈ బాలుడు పెరిగి పెద్దవాడై, అనేక సాధనలను కనుగొన్నాడు. మన ఇంటిలో వెలుగు బల్బులాంటి మహత్వ పూర్ణ సాధనలను కనుగొన్న మహా వ్యక్తే థామస్ ఆళ్వా ఎడిషన్.

ఎడిషన్ జీవనం నుండి మీరు ఏమేమి తెలుసుకున్నారో రాయండి.

_____

_____

_____

వెనుకటి తరగతిలో మీరు వినడం, మాట్లాడటం ఇబ్బందులు ఉన్నవారు సైగలు (సిగ్నల్స్) ద్వారా ఎలా మాట్లాడుతారో తెలుసుకున్నారు. ఇవే కాకుండా మాట్లాడటానికి సైగ అక్షరాలను కూడా ఉపయోగిస్తారనేది మీకు తెలుసా?

కింది వాటిని గమనించండి.

a 

b 



c 

d 

వ్రేళ్ళను ఉపయోగించి ఈ అక్షరాలను ఎలా తెలుసుకుంటున్నారో చూడండి.

@ITBS NOT TO BE REPUBLISHED

వీటితోపాటు చేతులు, వ్రేళ్ళ చలనంతో కొన్ని సైగలు (సిగ్నల్స్) చేసి తెలుపుతారు. ఉదాహరణకు ఇక్కడ కొన్ని సైగల సంకేతాలు, వాటి అర్థాలను ఇవ్వబడినవి. వాటిని జతపరచండి.

	కోపం
	వేరొకటి
	నేనొక్కడినే
	నిలబడు
	ఆశ్చర్యం

@KTBS NOT TO BE REPUBLISHED



చదివి - తెలుసుకోండి

దృష్టి వైకల్యంగలవారు బ్రైల్ లిపిని, వాక్ మరియు శ్రవణ వైకల్యులు సంకేతాక్షరాలను ఉపయోగించి, వేరేవాళ్ళతో సంవహనం జరుపుతారు. వీరూ మనవాళ్ళే, మనలాగానే అయితే వీరికి కొన్ని విశేష విద్య అవసరం ఉందనేది మీకు తెలిసుండనీ. వీరిని కూడా మనలాగనే చూడాలి.

మీ చుట్టు ప్రక్కల గల వికలాంగుల ప్రగతి గురించి, మీ పెద్దల సహాయంతో తెలుసుకోండి.

మీకివి తెలుసా?



బాల్యంలోనే అలవరచుకున్న నైపుణ్యాలు మరియు విలువలతో సర్. ఎం. విశ్వేశ్వరయ్యగారు భారతదేశ అత్యుత్తమ తంత్రజ్ఞాని అనిపించుకున్నారు. తమ తంత్రజ్ఞాన నైపుణ్యంతో ఆనకట్టలు, పరిశ్రమలు, రోడ్లు మొదలగు వాటిని నిర్మించి, వేలాది ప్రజలకు సేవ చేశారు. అందువల్ల వీరికి భారత ప్రభుత్వం 1955లో అతిశ్రేష్ట గౌరవమైన **భారత రత్న** అను బిరుదునిచ్చి గౌరవించింది.



మదర్ థెరెసా గారు తమ జీవితం పూర్తిగా రోగులకు, చేతగానివారికి, అనాథలకు సేవ చేశారు. ఈ సేవల వల్లనే వీరికి **నోబెల్ ప్రశస్తి** లభించింది.



కన్నడ చిత్ర నటుడు బాలకృష్ణగారికి చెవి వినపడకున్ననూ అద్భుతంగా నటించేవారు.

© SCERT TO BE REPUBLISHED


పాఠం-19
వృత్తి విశేషాలు

Z5W3X8

ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,

- స్థానికంగా మరియు వివిధ ప్రదేశాలలోని వివిధ రకాల వృత్తుల వారిని గుర్తిస్తారు.
- సంపాదించు (పనిచేయు) పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తిస్తారు.

ఇది సోము ఇల్లు. ఇతని ఇంటిలో ప్రతినిత్యం ఉపయోగించు చాలా వస్తువులు ఉన్నాయి. వీటిని దేనితో చేశారు? వీటిని ఎవరు తయారు చేస్తారు? పెద్దలను అడిగి తెలుసుకొని చెప్పండి.



రామన పల్లి ఒక చిన్న గ్రామం. ఈ గ్రామంలోని ప్రజలు చేయు వివిధ రకాల పనులను ఇక్కడ చూపించడమైనది. వీరు ఏపని లేదా వృత్తి చేస్తున్నారో ఖాళీవదిలిన స్థళంలో రాయండి.



© SCERT BS NOT TO BE REPUBLISHED



పనులు

1. _____
2. _____
3. _____
4. _____
5. _____
6. _____
7. _____
8. _____
9. _____
10. _____

వివిధ రకాల పనులను చేయు వ్యక్తుల చిత్రాలు కింద ఇవ్వబడినవి. వీరు ఎవరు. వీరు ఏ పనులను చేస్తున్నారో రాయండి.



_____ _____ _____ _____



_____ _____ _____ _____



_____ _____ _____ _____

_____ _____ _____ _____

@KTBS NOT TO BE REPUBLISHED




_____ _____ _____ _____

_____ _____ _____ _____

వీరు మీ ఊరిలో ఉన్నారా? మీ ఊరిలో ఉన్న వారికి (✓) గుర్తు వేయండి. ఇవిగాక మీ ఊరిలో చేయు ఇతర వృత్తులవారిని గుర్తించి, రాయండి.

_____ _____ _____ _____

_____ _____ _____ _____

_____ _____ _____ _____


_____ _____ _____ _____


కిందివారు చేయు పనులను అభినయించి (నటించి) చూపండి.

1. రైతు
2. వడ్రంగి
3. ఉపాధ్యాయుడు
4. వైద్యుడు
5. పోస్టుమ్యాన్
6. నర్తకి
7. దర్జి
8. గాయకి
9. పూల వ్యాపారిని
10. వాహన చోదకుడు

@KTBS NOT TO BE REPUBLISHED

కింది చిత్రకథ చదవండి.





NOT TO BE REPUBLISHED

కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

ఏనుగు ఏఏ వృత్తుల (పనులు) వారి దగ్గరకు వెళ్ళింది?

_____

_____

ఏనుగు ఏఏ వస్తువులను పొందింది?

_____

_____

కుమ్మరికి ఏనుగు ఎలా సహాయపడింది?

_____

_____

చదివి- తెలుసుకోండి.

ఒక వృత్తివారు మరొక వృత్తివారిని అవలంబిస్తారు.

కింది చిత్రాలను గమనించండి. మీరు వేసుకొను బట్టలు ఎలా తయారయ్యాయో తెలుసుకోండి.



ఎవరెవరి సహకారంతో మీరు ధరించు బట్టలు సిద్ధమైనాయో, చిత్రాల కింద ఇవ్వబడిన చదరాలలో రాయండి.

© KTBS NOT TO BE REPUBLISHED



చదివి- తెలుసుకోండి.

సిద్ధమైన వస్తువులు మనకు అంగళ్ళలో దొరకిననూ, వాటిని తయారు చేయడం వెనుక అనేక మంది వృత్తులవారి శ్రమ ఉంటుంది.

పెద్దవారే కాకుండా పిల్లలు కూడా వివిధ రకాల వృత్తులు చేస్తారనేది మీకు తెలుసు.

వెనుకటి తరగతిలో సంపాదించు పనిచేయుటతో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు.

మీరు చూసిన పనులలో పాల్గొన్న ఒక పిల్లవాడిని గురించి రాయండి. అతడు లేదా ఆమె ఎదుర్కొను సమస్యలలో నాలుగింటిని రాయండి.

_____

_____

_____

_____

@KTBS NOT TO BE REPUBLISHED

మీకివి తెలుసా?

